షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక









సంపుటి : 1 సంచిక : 252 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 24 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 252 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 24 july 2024 PAGES : 8 PRICE : 5/-


# వివేకా హత్యకేసు త్వరలో తేలుస్తాం



- అమరావతికి మళ్లీ మంచి రోజులు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వల్ల బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేని పరిస్థితి
- రెండు నెలలు సమయం తీసుకొని రాష్ట్ర బడ్జెట్ పెడతాం
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

హు కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు త్వరలోనే జవాబు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు అనేక మలుపులు తిరిగింది. హత్య జరిగాక ఘటనాస్థలికి సీఐ వెళ్లారు. సీబీఐకి విషయం తెలపడానికి ఆయన సిద్ధపడ్డారు. కానీ, అప్పటి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసి సీఐకి పదోన్నతి ఇచ్చింది. విచారణాధికారిపై కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే పరిస్థితి. నేరస్థుడే సీఎం అయితే పోలీసులు కూడా వంత పాడే పరిస్థితి. వివేకా హత్య కేసు నిందితుల అరెస్టుకు వెళ్లిన సీబీఐ సిబ్బందే వెనక్కి తిరిగి వచ్చారు. ప్రభుత్వ ఆదాయం ఐదేళ్లలో దోపిడీ జరిగింది. ఇసుక, మద్యం వంటివి రూ.లక్షల కోట్ల మేర దోపిడీ జరిగాయి. అసమర్థ నిర్ణయాలతో అభివద్ధి లేక ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. 2019 నుంచి రాష్ట్ర వద్ధిరేటు - మిగతా3లో

# అమరావతి రాజధానికి రూ.15 వేల కోట్లు



- కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సదుపాయాలు
- పోలవరం సత్వర నిర్మాణానికి పూర్తి ఆర్థిక సాయం
- పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం
- పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్


**దిల్లీ**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ఆర్థిక సహాయం చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. పార్లమెంటులో మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మన రాష్ట్రానికి కేటాయించిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి.. విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్%–%బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ%–%చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, - మిగతా3లో

## బాధ్యతలు స్వీకరించిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం,**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ (జీవీఎంసీ) కమిషనర్‌గా పి. సంపత్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.





## కేంద్ర బడ్జెట్ కాదు.. ఎన్నికల మేనిఫెస్టో

- బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు సీఎం చంద్రబాబు లక్ష కోట్ల రూపాయలు అవసరమని చెప్పారు
- అసలు ఆ లక్ష కోట్లు అనే లెక్కలు ఎలా వేశారో తమకు అర్థం కాలేదు
- చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ఏడాదికి లక్ష కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ. 5 లక్షల కోట్లు చాలని చెప్పారు
- అమరావతి రాజధానికి కేవలం రూ.15వేల కోట్లు ఇస్తున్నట్లు ఎలా చెప్పారు
- "వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు అన్న వారు.. ఎప్పుడెప్పుడు ఎంత ఇస్తారో చెప్పలేదు.

## ప్రతిపక్ష నేత హోదా కోసం హైకోర్టును ఆశ్రయించిన జగన్




**అమరావతి**

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని మంగళవారం నాడు హైకోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. సభలో - మిగతా3లో

# జగన్ రెడ్డి ఎంతగా కక్ష సాధింపులకు పాల్పడ్డారో చెప్పేందుకు ఇది నిదర్శనం



- నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డితో కలిసి హాజరైన కొల్లు రవీంద్ర
- బాధితుల నుంచి వినతుల స్వీకరణ

**అమరావతి**

ప్రశ్నిస్తే కేసు, ఎదిరిస్తే దాడి అనేలా సాగిన జగన్ రెడ్డి అరాచకాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. మంత్రి కొల్లు రవీంద్ర నేడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. వందలాదిగా తరలి వచ్చిన బాధితులతో మాట్లాడారు. వారి నుండి వినతులు స్వీకరించారు. ఎక్కువగా భూ అక్రమాలు, గనులు మైనింగ్ దోపిడీలపైనే ఫిర్యాదులు రావడంపట్ల కొల్లు రవీంద్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తప్పులు చేయడమే కాకుండా తిరిగి తమపైనే కేసులు పెట్టినట్లు పలువురు బాధితులు పేర్కొనడంతో, ఆయన అధికారులతో అక్రమ కేసుల అంశంపై మాట్లాడారు. అక్రమ కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో నామినేటెడ్ పదవుల కోసం వచ్చిన పార్టీ కార్యకర్తల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని, కానీ, ముఖ్యమంత్రి - మిగతా3లో

# వివేకా హత్య కేసు త్వరలో తేలుస్తాం

-మొదటిపేజీ తరువాయి

పడిపోయింది. మూలధనాన్ని 60 శాతం మేర తగ్గించారు. జలవనరులపై 56శాతం, రోడ్లపై 85శాతం మూలధనం తగ్గింది. రాష్ట్రంలో తప్పకుండా రోడ్లను బాగు చేస్తాం. రేపటి నుంచి మరో 3 శ్వేతపత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొంది. రెండు నెలల సమయం తీసుకుని రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు వచ్చామని తెలిపారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. "పీవీ ఆర్థిక సంస్కరణలు దేశంలో పెనుమార్పులకు నాంది పలికాయి. విజన్ 2020 తయారు చేశాక అభివద్ధి ప్రారంభించాం. నాడు ఐటీకి ప్రాధాన్యమిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో బ్రహ్మాండంగా అభివద్ధి సాధ్యమైంది. ఇవాళ తెలుగువాళ్లు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కనిపించే పరిస్థితి వచ్చింది. తెలుగువారు అంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారు. క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఒకే ఒక ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా, జనసేన కలిసి పనిచేస్తాయని మొదటగా పవన్ చెప్పారు. ఇద్దరం కలిసిన అనంతరం భాజపా కూడా ముందుకొచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు..రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు. రాష్ట్రాన్ని అభివద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళ్తాం. అమరావతిని సర్వ నాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు. అమరావతి దేవతల రాజధాని.. అలాంటిది నిన్నటి వరకు ఏమైందో మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చి బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయించింది. అమరావతికి మళ్లీ మంచిరోజులు వచ్చాయనే ఆశ అందరిలో కనిపిస్తోంది. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే దాదాపు రెండు..మూడు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపద వచ్చి ఉండేది. ఈ రోజు అప్పులు చేయాల్సిన అవస్థ తీరేది. తెదేపా హయాంలో ఏపీ జీవనాడి పోలవరం 72శాతం పూర్తయింది. 2020%-%21 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు. కావాలని కాంట్రాక్టర్లను, అధికారులను మార్చడం.. రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడం చేశారు తప్ప ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేకపోయారని విమర్శించారు.

# కేంద్ర బడ్జెట్ కాదు.. ఎన్నికల మేనిఫెస్టో: షర్మిల

**విజయవాడ:** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో అనడం కరెక్ట్ అని విమర్శించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా బడ్జెట్‌ను కూడా ఇష్టం వచ్చినట్లుగా ప్రకటించారని మండిపడ్డారు. ఇది బడ్జెట్ నా.. లేదా ఎన్నికల హామీలా అనేది బీజేపీ పెద్దలు చెప్పాలని ప్రశ్నించారు.

**అమరావతికి రూ.15 వేల కోట్లేనా..?**

బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు సీఎం చంద్రబాబు లక్ష కోట్ల రూపాయలు అవసరమని చెప్పారని.. అసలు ఆ లక్ష కోట్లు అనే లెక్కలు ఎలా వేశారో తమకు అర్థం కాలేదన్నారు. విభజన చట్టంలోని అంశాలు అమలుకు రూ.12 నుంచి రూ.15 లక్షల కోట్లు అవసరమని తెలిపారు. చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ఏడాదికి లక్ష కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ. 5 లక్షల కోట్లు చాలని చెప్పారని అన్నారు. అమరావతి రాజధానికి కేవలం రూ.15వేల కోట్లు ఇస్తున్నట్లు ఎలా చెప్పారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. పదేళ్లుగా ఏమీ చేయకపోయినప్పటికీ.. ఇప్పుడయినా పూర్తి చేస్తామని ముందుకు వచ్చారన్నారు. పోలవరం పునరావాస బాధితులకు ఎంత మేర నష్టపరిహారం ఇస్తున్నారని ప్రశ్నించారు. లైఫ్ లైన్ ప్రాజెక్టు పోలవరం విషయంలో పూర్తి గణాంకాలు ఎందుకు



చెప్పడం లేదని నిలదీశారు. ఇండస్ట్రీయల్ హబ్ నిర్మాణానికి సహకారం అందిస్తామని చెప్పినా.. డబ్బులు ఎంత ఇస్తారో కేంద్రం చెప్పలేదని అన్నారు.

**ప్రత్యేక హోదాపై మాట్లాడరా....?**


"వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు అన్న వారు.. ఎప్పుడెప్పుడు ఎంత ఇస్తారో చెప్పలేదు. దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అయినా సమాచారం ఉందా..? అసలు మానేసి కొసరు ఇచ్చినట్లుగా ఈ బడ్జెట్ గణాంకాలు ఉన్నాయి. ప్రత్యేక హోదా గురించి ఇప్పుడు కూడా ఎందుకు మాట్లాడటం లేదు. తిరుపతిలో సభ పెట్టి పదేళ్లు హోదా అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చింది నిజం కాదా..? ఆ మాటను నిలబెట్టుకోవడం లేదని మీరే చెబుతున్నారా..? కనీస ప్రస్తావన కూడా బడ్జెట్‌లో లేదంటే మీరు మోసం చేసినట్లు కాదా..? రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటింది.. ప్రజల హక్కు. పార్లమెంట్ యాక్ట్ అయినప్పుడు అమలు చేయాల్సిన బాధ్యత బీజేపీపై లేదా..? హోదా లేకుంటే.. పరిశ్రమలు రాష్ట్రానికి ఎందుకు వస్తాయి. ఈ పదేళ్లల్లో కొత్తగా పది పరిశ్రమలు కూడా రాలేదు. హోదా లేకుండా ముష్టి పడేస్తామంటే మేము పండుగ చేసుకోవాలా" అని షర్మిల ప్రశ్నించారు.

**చంద్రబాబు కేంద్రాన్ని ప్రశ్నించరా....?**

"ఏపీలో ఉన్న 25 మంది ఎంపీలు మొత్తం బీజేపీ ఎంపీలే. ఏపీ ఎంపీల ద్వారానే బీజేపీ అధికారంలో ఉన్నా.. ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు సాధించడం లేదు. విశాఖ వంటి నగరాల్లో మెట్రో కూడా అవసరం లేదా..? చంద్రబాబు వంటి నాయకులు కూడా కేంద్రాన్ని ప్రశ్నించరా..? మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీకి అన్యాయం చేస్తూనే ఉన్నారు. మోదీ ఏపీని మోసం చేస్తూనే ఉన్నారు.. అందరూ ఆలోచన చేయండి. ఈ బడ్జెట్‌లా కాదు.. మేనిఫెస్టోలా ఉంది. ప్రజలు, యువత, చిరు వ్యాపారులు ఎవరూ హర్షించని బడ్జెట్ ఇది. ఈరోజు 1200 పాయింట్లు సెన్సెక్స్ కూడా కోల్పోయింది. చంద్రబాబు గారు మోసపోయింది చాలు.. బీజేపీకి మద్దతు ఇవ్వడం అనవసరం. బీజేపీ అధికారంలో ఉన్నంత వరకు ఏపీకీ న్యాయం జరగదు" అని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆదాయం పెంచుకోనేది ఎలా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం గత కొన్నేళ్ళుగా తగ్గిపోతోంది. 2014-19 మధ్య అంతంత మాత్రంగా ఉన్న ఆదాయం ఆ తర్వాత గణనీయంగా పడిపోయింది. ఇందులో విధానపరమైన లోపాలతో పాటు పన్ను ఎగవేతలు యథేచ్ఛగా సాగడమే దీనికి ప్రధాన కారణం.జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు చెల్లించే పన్నులు, ప్రభుత్వానికి జమ చేసే పన్నుల్లో వ్యత్యాసం పెరిగిపోయింది. కొన్నేళ్ళ క్రితం ఓ ఉద్యోగ సంఘంతో ప్రభుత్వానికి ఘర్షణ వైఖరి ఏర్పడటానికి కారణం కూడా ఇదేననే ప్రచారం ఉంది. పన్నుల వసూళ్లను నేరుగా పర్యవేక్షించే శాఖల్లో కొందరి చేతివాటంతో ఖజానాకు రావాల్సిన ఆదాయానికి భారీగా గండిపడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. జీఎస్టీ వసూళ్లలో ప్రభుత్వానికి- పన్ను చెల్లింపు దారులకు మధ్య వ్యాపారులు మాత్రమే ఉంటారు.కొనుగోలు దారుడు చెల్లించే పన్ను ప్రభుత్వానికి సక్రమంగా చేరుతుందా లేదో పర్యవేక్షించే యంత్రాంగం మాత్రం గాడి తప్పింది. ఇలా కొన్ని వందల కోట్ల రుపాయలు దారి మళ్లాయనే ఆరోపణలపై పోలీస్ కేసులు కూడా నమోదయ్యాయి. వీటి విచారణ ఎటూ తేలలేదు.జీఎస్టీ వసూళ్లతో పాటు ఏపీలో సేల్స్ టాక్స్ ద్వారా వచ్చే ఆదాయానికి కూడా భారీగా గండి పడింది. పెట్రోల్, డీసెల్, గ్యాస్ అమ్మకాలపై వచ్చే ఆదాయంలో గత ఐదేళ్లలో దాదాపు రూ.3500కోట్ల రుపాయలకు గండిపడింది. దీనికి ప్రధాన కారణం ఏపీతో పోలిస్తే పొరుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తక్కువగా ఉండటమే ప్రధాన కారణం.2018-19లో ఏపీలో సేల్స్ టాక్స్ ఆదాయం రూ.22వేల కోట్ల రుపాయలుగా ఉంటే 2023-24కు అది రూ.18,500కోట్లకు పడిపోయింది. ఐదేళ్లలో దాదాపు రూ.3500కోట్ల ఆదాయాన్ని ఏపీ కోల్పోయింది. ఇలా సేల్స్ టాక్స్ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మొత్తం కర్ణాటక, తెలంగాణ, ఒడిశా వంటి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. ఆ రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో ఇంధన సుంకాలు అధికంగా ఉండటంతో ఏపీలో అమ్మకాలు పడిపోయాయి.ఏపీలో ఐదేళ్లలో సేల్స్ టాక్స్ రూపంలో ఐదేళ్లలో రూ.3500కోట్ల రుపాయల ఆదాయాన్ని కోల్పోతే పొరుగున ఉన్న తెలంగాణలో 2018-19లో 19వేల కోట్ల నుంచి 2023-24నాటికి రూ.29వేల కోట్ల రుపాయలకు ఆదాయాన్ని పెంచుకోగలిగింది. సేల్స్ టాక్స్‌తో పాటు




రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా ఐదేళ్లలో గణనీయంగా పడిపోయినట్టు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదాయం పడిపోవడానికి విధానపరమైన లోపాలే ప్రధాన కారణంగా కనిపిస్తాయి. ప్రభుత్వంతో వ్యాపారానికి మల్టీ నేషనల్ కంపెనీలు సుముఖత చూపడం లేదు. ప్రభుత్వంతో వ్యాపార ఒప్పందాలు చేసుకోడానికి వెండర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు.కాంట్రాక్టులు దక్కిన నాటి నుంచి బిల్లులు చెల్లించే సమయానికి లాభాల మాట అటుంచితే వడ్డీలు పెరిగిపోతున్నాయనే ఆందోళన ఆ వర్గాల్లో ఉంది. ఓ వైపు పన్ను వసూళ్లలో ఉద్యోగుల నిర్లక్ష్యం, చేతివాటం, మరోవైపు ప్రభుత్వంతో వ్యాపారం లేకపోవడంతో ఖజానాకు గండిపడుతోంది.సంక్షేమ పథకాలను అమలు చేయడం, ప్రభుత్వ కార్యక్రమాలను గాడిన పెట్టడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే కనీసం మొదటి రెండేళ్లు పూర్తిగా అప్పులపై నడవక తప్పని పరిస్థితులు ఏపీలో ఉన్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించాలంటే 2019నాటికి కాంట్రాక్టర్లకు దాదాపు రూ.9వేల కోట్ల రుపాయల బిల్లులు చెల్లించాల్సి ఉంది.వాటిలో కనీసం సగమైనా చెల్లిస్తే తప్ప ఆ పనులు తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేవు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో విద్యార్థినులకు ఉచితంగా అందించే శానిటరీ నాప్కిన్స్ సప్లై చేసిన బహుళజాతి కంపెనీకి రూ.2.70కోట్ల రుపాయలు ఐదేళ్లుగా చెల్లించలేదు. దీంతో ఆ కంపెనీ ఏపీ ప్రభుత్వంతో ఎలాంటి వ్యాపార లావాదేవీలు పెట్టుకోవద్దని డిస్ట్రిబ్యూటర్లపై ఆంక్షలు విధించింది.ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాడిన పడాలంటే దానికి ప్రభుత్వం చాలా తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అదే సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, పెట్టుబడులకు ఖచ్చితమైన భరోసా, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం, ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన రాజకీయ వాతావరణం కూడా అత్యవసరంగా కనిపిస్తోంది. రాజకీయాలతో పాటు శాంతిభద్రతలు కూడా రాష్ట్రాన్ని గాడిన పెడితేనే ఏపీ అభివృద్ధి బాటలో నడవగలుగుతుంది.

## నిన్న విశాఖ... ఇవాళ తిరుపతి

## కార్పొరేషన్లపై సైకిల్ గురి

తిరుపతి కార్పొరేషన్. ఎన్నికల ముందు దాకా ఒకే పార్టీది ఆధిపత్యం. తిరుగులేని నాయకత్వం. ఇప్పుడు సీన్ మారింది. 50 డివిజన్?లు ఉన్న తిరుపతి కార్పొరేషన్?కు 3 ఏళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో పూర్తి మెజారిటీని వైసీపీ సొంతం చేసుకుంది. 49 డివిజన్లకు ఎన్నికలు జరిగితే 48 స్థానాలను వైసీపీ, ఒక్క డివిజన్ లోనే టిడిపి జెండా ఎగుర వేసింది. మేయర్?గా శిరీష, డిప్యూటీ మేయర్లు?గా భూమన అభినయ్, ముద్దుల నారాయణ ఎన్నిక అయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భూమన అభినయ్ తన డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేశారు. తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిని చవి చూశారు. దీంతో తిరుపతి కార్పొరేషన్?లో? వైసీపీకి గేమ్ చేంజ్ ప్రారంభమైంది. 2024 ఎన్నికలకు ముందే వైసీపీకి చెందిన 5 మంది కార్పొరేటర్లు పార్టీ మారారు. ఇద్దరు టిడిపిలోకి, ముగ్గురు జనసేనలోకి చేరిపోయారు.ఎన్నికల ముందు ఆ తర్వాత వైసీపీ కార్పొరేటర్లు పార్టీ ఫిర్యాయింపులపై పెద్ద ప్రచారం జరిగింది. ఇక ఫలితాల తర్వాత ఇప్పుడు జంపింగ్?కు కార్పొరేటర్లు ఆసక్తి చూపుతున్నారు. మేయర్ శిరీష ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకున్నా డిప్యూటీ మేయర్ పొద్దున నారాయణతో పాటు పలువురు వైసీపీ కార్పొరేటర్లు కూటమిలో చేరేందుకు ఎవరి ప్రయత్నం వాళ్ళు చేసుకుంటున్నారు. జనసేనలోకి జంప్ చేయాలా, లేదంటే టిడిపిలో చేరాలా అన్న సందిగ్ధతలో ఉన్నారు. ఈ మేరకు వారం రోజుల క్రితం జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో సొంత పార్టీ నిర్ణయాలను తప్పుపడుతూ గళమెత్తిన వైసిపి కార్పొరేటర్లు పార్టీని వీడుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే ఎన్నికల ఫలితాల తరువాత మాజీ ఎమ్మెల్యే భూమన కుటుంబానికి దూరంగా ఉన్న కార్పొరేటర్లు ఇప్పుడు ఏ పార్టీ జెండాను భుజాన ఎత్తుకోవాలో తేలిక తికమక పడుతున్నారు.ఇందులో భాగంగానే తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో వైసీపీ కార్పొరేటర్లు రహస్య సమావేశం అయ్యారు.

## అమరావతి రాజధానికి రూ.15 వేల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

హైవేల అభివద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ %-% చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్%-%బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

## ప్రతిపక్ష నేత హోదా కోసం

## హైకోర్టును ఆశ్రయించిన జగన్




-మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్షంలో ఎవరు ఎక్కువ సభ్యులు ఉంటే వారికి ప్రతిపక్ష హోదా ఉంటుందని అన్నారు. ఆ పార్టీ నేతకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలన్నారు. ఏపీ శాసనసభలో పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ప్రతిపక్ష నేతగా హోదా ఇవ్వాలని లేఖ రాసినా ఇవ్వలేదని పిటిషన్‌లో తెలిపారు. వెంటనే తనకు ప్రతిపక్ష నేతగా హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్‌లో జగన్ కోరారు. కాగా.. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీ ఘోర పరాజయం పాలైంది. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జగన్ ఈసారి ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవిచూశారు. కేవలం 11 సీట్లు మాత్రమే గెలిచి ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయారు. సాధారణంగా ప్రతిపక్ష హోదాకు 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాల్సి ఉంటుంది. కానీ వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది. దీంతో ప్రతిపక్ష హోదా కూడా జగన్ దక్కకుండాపోయింది. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి జగన్ లేఖ రాశారు. ప్రజా సమస్యలను చట్టసభల్లో బలంగా వినిపించేందుకు వైసీపీకి ప్రతిపక్ష హోదా ఉండాలని.. ఈ విషయంలో మరోసారి ఆలోచించాలని అన్నారు. ప్రతిపక్ష హోదాకు 10శాతం సీట్లు కావాలని ఎక్కడా లేదని జగన్ లేఖలో పేర్కొన్నారు.

## జగన్ రెడ్డి ఎంతగా కక్ష సాధింపులకు పాల్పడ్డారో

## చెప్పేందుకు ఇది నిదర్శనం: మంత్రి కొల్లు రవీంద్ర

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమేనని మరోసారి నిరూపించుకున్నారన్నారు. మంత్రులు ఎన్ని పనులున్నా, ఎంతటి సమస్యల్లో ఉన్నా ప్రతి రోజూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని నిర్ణయించడం ప్రజల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఇవాళ ఇక్కడకు వచ్చిన వారిలో ఎక్కువ మంది అక్రమ కేసుల బాధితులే ఉన్నారని, జగన్ రెడ్డి ఎంతగా కక్ష సాధింపులకు పాల్పడ్డారో చెప్పేందుకు ఇది నిదర్శనం అని వచ్చిన వారితో పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడానికే తాము ఉన్నామని, నిత్యం వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టితో పని చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా

## కేంద్ర బడ్జెట్ ఉంది: లంకా దినకర్

**నేడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్**

**ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి నిర్మలా రికార్డు సృష్టించారన్న లంకా దినకర్**

**ఏపీ రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించడం సంతోషకరమని వెల్లడి**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ప్రవేశపెట్టి బడ్జెట్ పై ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ స్పందించారు. ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారని కొనియాడారు. మహిళా శక్తికి మోదీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని వెల్లడించారు. వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని లంకా దినకర్ అభివర్ణించారు. ఉత్పాదకత, ఉపాధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి తదితర 9 అంశాలకు బడ్జెట్ లో ప్రాధాన్యం ఇచ్చారని వివరించారు. మధ్య తరగతి ప్రజలకు ఊతమిచ్చేలా బడ్జెట్ ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో మోదీ ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారమే బడ్జెట్ లో పొందుపరిచారని లంకా దినకర్ స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు.

## అపార నష్టాన్ని మిగిల్చిన వానలు

**ఏలూరు :** ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అతలాకుతలం అయ్యాయి. పంట మునకతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అలాగే తూర్పుగోదావరి ఏజెన్సీ ప్రాంతాల్లో చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం పచ్చగా ఉండే కోనసీమ ప్రాంతమంతా నీటి ముంపులో ఉంది;కాకినాడ ప్రాంతంలో తీర ప్రాంతంలో ప్రజలు సముద్ర కోతతో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని భయంతో ఉన్నారు. రాజమండ్రి ప్రాంతంలోని కడియం వంటి ప్రాంతాల్లో రోడ్లన్ని వాగులను తలపిస్తున్నాయి. నర్సరీలు, ఉద్యాన పంటలు నీటిలోనే ఉన్నాయి. అలాగే వరి పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయికోనసీమ ప్రాంతంలో పంటలు నీట మునిగాయి. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉండ్రాజవరం ఎర్ర కాలువ నీరు గట్లు తెంచుకోవడంతో వరి చేలు నీటితో ముంచెత్తాయి. కాట్రేనికోన మండలం కుండలేశ్వరం వద్ద పంట కాలువ వైపు కుంగిన ఏటి గట్టును కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పరిశీలించారు. కోటిపల్లి రేవులో పడవ ప్రయాణాలు నిలిపివేశారు. నిడదవోలు, నల్లజర్లలో భారీ వర్షంలోనే తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పర్యవేక్షణ చేశారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట మండలంలో పంట పొలాలన్నీ నీట మునిగాయి. ఏలేరు, తూర్పు డెల్టా పరిధిలో కాలువలు పొంగిపొర్లుతున్నాయి.తూర్పుగోదావరి జిల్లాలోని ధవళేశ్వరంలో 8.70 అడుగుల నీటిమట్టం నమోదు అయింది. దీనిలో 4.09 లక్షల క్యూసెక్కుల వరదనీటిని 175 గేట్ల ఎత్తి దిగువకు విడిచిపెట్టారు. ధవలేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ఇచ్చారు. దీంతో కోనసీమ జిల్లాలో ఏడు గ్రామాలు ముంపుకు గురుకానున్నాయి. రాజమండ్రి పాత బ్రిడ్జి వద్ద 9 మీటర్లు నీటిమట్టం ఉంది. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాలులకు 4,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పోలవరం ఎగువ కాఫర్ డ్యాం వద్ద నీటి మట్టం 30.600 మీటర్లకు చేరింది. దీంతో దిగువకు 5.87 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి సిద్ధపడ్డారు.అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని రాజవొమ్మంగి, జీకే వీధి, ఎటపాక, మారేడుమిల్లు మండలాల్లో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వీఆర్ పురం మండలంలో గోదావరి నదీ పరివాహక ప్రాంతాలైన తుమ్మలేరు పంచాయతీ, శ్రీరామగిరి పంచాయతీల్లో నాలుగు గ్రామాల చొప్పున ముంపులో ఉన్నాయి. వీరంత కొండలు, గుట్టలపైకి పరుగులుతీశారు. వీరి కనీసం అవసరాలు తీర్చే నాథుడు కూడా లేడు.చింతూరు మండలంలోని చీకటివాగు, సోకిలేరు, కొయ్యూరు వాగు, చంద్రవంక వాగులు ఉద్ధృతంగా ప్రవాహించడంతో దాదాపు 70 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొయగురు వాగు వరద దాటికి రహదారి కోతకు గురైంది. ఏలూరు జిల్లాలో దాదాపు 25 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 40 వేల ఎకరాల పంటకు నష్టం జరిగింది. అందులో 2,751 ఎకరాల్లో వరి నారు మడులు దెబ్బతిన్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# దొనకొండ విమానాశ్రయం భూసేకరణ పై కలెక్టర్ ఆరా



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 23)
దొనకొండలోని విమానాశ్రయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, మంగళవారం దొనకొండలోని విమానాశ్రయ ప్రదేశాన్ని పరిశీలించారు. విమానాశ్రయానికి ఎన్ని ఎకరాల భూమి అవసరం ఉంది, ఎంత భూమిని ప్రతిపాదించారు, అందులో ఏమైనా ఆక్రమణలు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. (తరువాయి 4లో...)

# పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ

పలు రికార్డులు, నమోదైన కేసులపై ఆరా
పాత నేరస్థులపై నిత్యం నిఘా ఉంచాలి
దౌర్జన్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి
ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలి
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, టంగుటూరు, జులై 23)
పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి టంగుటూరు, సింగరాయకొండ పోలీస్ స్టేషన్లు, సింగరాయకొండ సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ లో పలు రికార్డ్స్ లను, పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నదని ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్‌ల పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, రౌడీషీటర్ లు కదలికలపై నిఘా ఉంచాలని, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడవద్దన్నారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై, నూతన చట్టాలు, మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, పాఠశాలలు, కాలేజీల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలన్ని వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా (తరువాయి 4లో...)

# అండదండలున్నాయ్ ఎవరేం చేస్తారు ?



చింతలపాలెంలో బరితెగించి యంత్రాలతో ఇసుక తరలింపు
కాసుల మత్తులో గ్రామ రెవెన్యూ అధికారి
కళ్ళ ముందే ఇసుక తరలిస్తున్నా
ఏమీ జరగనట్టు ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 23)
ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలకు, వారి క్షేత్ర స్థాయి నాయకత్వాలకు రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుక మాఫియా చర్యలకు పాల్పడవద్దని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశించినా ఇసుక అక్రమ తరలింపు, తవ్వకాల మాఫీయా కార్యక్రమాలలో ఎవరూ భాగస్వాములు కాకూడదు అని హెచ్చరించినా కొండపి నియోజకవర్గం లో రెచ్చి పోతున్నారు. జరుగుమల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారి అండదండలతో పెట్రేగి పోతున్నారు. చింతలపాలెంలో పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుకను యంత్రాల ద్వారా తవ్వి ఇష్టారీతిన తరలిస్తున్న స్థానిక రెవెన్యూ, సెబ్, పోలీస్ యంత్రాంగానికి చీమ కుట్టినట్లు లేదు. కనీసం నియంత్రించాలి అనే ఆలోచన కూడా లేకుండా పోయింది. ఎవరు ఏమనుకున్నా, (తరువాయి 4లో...)

# చెన్నకేశవా.... ఇదేం పని....!

పనులు చేయకుండానే బిల్లులా
ఇదేం బరితెగింపు అంటున్న ప్రజలు
అక్రమార్కుల పై క్రిమినల్ కేసులు కట్టాలి
టీడీపీ నేతల డిమాండ్


వెలుగు
ప్రకాశం
గాయంవారిపల్లిలో గారడీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 23)
సాక్షాత్తు దేవుని పేరు పెట్టుకుని మెరుగైన మౌళిక వసతులకు కృషి చేయాల్సిన గత పంచాయతీరాజ్ ఏఈ చెన్నకేశవులు అవినీతికి పాల్పడి పనులు జరగకున్నా జరిగినట్లు బిల్లులు చేసి బరితెగింపుకు పాల్పడ్డాడు. పిఆర్ ఏఈ గా పని చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన చెన్నకేశవులు ఇప్పుడు ఆయన ఓ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. హనుమంతునిపాడు (తరువాయి 4లో...)

# విద్యుత్ వైరు తగిలి విద్యార్థులు సజీవ దహనం

సరదాగా వెళుతూ తిరిగిరాని లోకానికి
దుఖ సాగరంలో కనిగిరి
విజేత కాలేజీలో విషాద ఛాయలు
రోధిస్తున్న తల్లిదండ్రులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 23)
కాలేజీ నుండి సరదాగా చెరువు వద్దకు వెళ్ళి ఈత కొట్టాలనుకున్న ముగ్గురు విద్యార్థులు మార్గమధ్యంలో విద్యుత్ వైరు తగిలి సజీవ దహనమయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కనిగిరిలోని విజేత కాలేజీకి చెందిన బాలాజి, గౌతమ్ కుమార్, నజీర్‌లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. క్లాసులు ముగిసిన అనంతరం సరదాగా పునుగోడు చెరువుకు వెళ్ళాలనుకున్నారు. అనుకున్నదే తడువుగా మోటారు బైకు పై వెళుతున్న క్రమంలో పునుగోడు ఎస్టీ కాలనీ సమీపంలో అప్పుడే తెగి వేలాడుతున్న విద్యుత్ వైరు వారికి తగిలింది. ఈత కోసం వెళుతున్న ముగ్గురు విద్యార్థులు తెగి వేలాడుతున్న విద్యుత్ వైరును చూడకపోవడం వల్లే ఈ ఘోరం జరిగింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఆ ప్రాంతంలో గాలి వీయడం వల్ల మెయిన్ లైను వైరు తెగినట్లు స్థాని కులు తెలిపారు.



తెగిన వైరు ను విద్యార్థులు చూడక పోవ డం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబు తున్నారు. ఒకే కాలేజీకి చెందిన ముగ్గురు విద్యార్థుల మృతితో స్థానిక విజేత కాలేజీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులు నివాసం ఉండే రాజీవనగర్, ఇందిరా కాలనీ, దేవంగా నగర్‌లలో విషాద ఛాయలు నెలకొన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సంఘటన ప్రాంతానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే విద్యుత్ డిఈ, ఏడిఈలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారితో పాటు విద్యుత్ విజిలెన్స్ సిఐ కూడా అక్కడకు వచ్చారు. సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రామరాజుతో పాటు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ త్యాగరాజులు పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలు సేకరించారు. (తరువాయి 4లో...)

# జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడం పై మంత్రులు, ఎమ్మెల్యేలు హర్షం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు
ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి వారిలో (తరువాయి 4లో...)

# దొనకొండ విమానాశ్రయం భూసేకరణ పై కలెక్టర్ ఆరా



విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములకు సంబంధించిన వివరాలను మ్యాపుల ద్వారా ఆర్డీఓ శ్రీ జాన్ ఇర్విన్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. దొనకొండ విమానాశ్రయ పూర్తి సమాచారంను క్లుప్తంగా నివేదికను సిద్ధంచేసి అందజేయాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవో ను ఆదేశించారు. కలెక్టర్ వెంట దర్శి నియోజకవర్గం ఇన్చార్జి డా గొట్టిపాటి లక్ష్మి, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ వసంత రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడం పై మంత్రులు, ఎమ్మెల్యేలు హర్షం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయ్ కుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావులు ఉన్నారు.



# మధ్యాహ్నం భోజనం పరిశీలన

(షణ్ముఖ వెలుగు, బేస్తవారపేట, జులై 23)

మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారి కాశయ్య పరిశీలించారు. మంగళవారం మండలంలోని సలకలవీడు ఎంపియుపి స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్ను తెలుసుకునేందుకు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. స్వయంగా ఎంఈఓ భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.



# అన్నా క్యాంటీన్ పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

## యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూదూరి ఎరిక్షన్ బాబు

## నోరు ఉందికదా అని ఎలా పడితే ఆలా మాట్లాడితే ఊరుకోబోం

## నోరుజారితే చట్టపరమైన చర్యలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 23)

అన్నా క్యాంటీన్ పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యాఖ్యల పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్‌లో అన్నం తినే పేదలను బిచ్చగాళ్ళతో పోల్చడం తాటిపర్తి చంద్రశేఖర్‌కు సిగ్గు అనిపించలేదా అని ప్రశ్నించారు. అన్నం తినే ఎవరూ అన్నా క్యాంటీన్ గురించి హేళనగా మాట్లాడరన్నారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పేద ప్రజలకు క్షమాపణలు కోరాలని హెచ్చరించారు. గతంలో కూడా నోరు ఉంది కదా అని మీడియా సమావేశాలలో ఎలా పడితే ఆలా మాట్లాడుతున్నారని, మరోసారి ఇలా మాట్లాడితే ఖచ్చితంగా చట్టపరంగా చంద్రశేఖర్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరబ్రహ్మ స్వరూపమైన అన్నం పై మాట్లాడిన ఎవరు బాగుపడిన చరిత్ర లేదని తెలిపారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# బడ్జెట్‌లో నిధులపై స్పష్టత లేదు


## సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులు తప్ప మిగతా అంశాల్లో స్పష్టత లేదని సీపీఎం భావిస్తుందని సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి తెలిపారు. పారిశ్రామిక క్యారిడార్ల అభివృద్ధిలో దొనకొండకు చోటు లేకపోవడం అన్యాయం. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సిన కనిగిరి నింమ్జ్ గురించి ప్రస్తావన లేదు. నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైను పూర్తి, ఒంగోలు- దొనకొండ, కంభం-బాకరరావుపేట రైల్వే లైన్లో పనులు మొదలు పెట్టడంపై స్పష్టత ఇవ్వలేదు. రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా ప్రకాశం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు గురించి ప్రతిపాదనలు పెట్టలేదు. వెనకబడిన ప్రాంతం అయిన ప్రకాశం జిల్లాను ప్రస్తావించారు తప్ప అభివృద్ధికి ఈ బడ్జెట్లో ఎంత నిధులు కేటాయిస్తారో స్పష్టత లేదు. పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికవసరమైన ఎంత నిధులు కేటాయిస్తారు చెప్పలేదు. అలాగే ఏపీ ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు, ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే జోన్ గురించి కనీస ప్రస్తావన లేదు వ్యవసాయ రంగ అభివృద్ధి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు లేవు. మధ్యతరగతి వర్గానికి పన్ను రాయితీలు ఇవ్వలేదు. కార్మికులు, పేదలు, దళితులు, గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు లేవని జీవి కొండారెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెలిపారు.

# నీటి సమస్యకు పరిష్కారం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)





మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారుల చొరవతో 13వ వార్డు కన్వీనర్ బొడ్డు సుబ్బయ్య బెస్తపాలెంలో దగ్గరుండి పైపులు చేయించి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చెన్నకేశవా.... ఇదేం పని....!

మండలపరిషత్ ఏఈగా పని చేస్తున్న సమయంలో వైసీపీ నాయకులతో కుమ్మక్కై గ్రావెల్, సిసి రోడ్లు వేయకున్నా ఎంబుక్‌లు రికార్డు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారు. ఆఖరుకు పది కాలాల పాటు ఉండే సిసి రోడ్లను కూడా వేయకున్నా వేసినట్లు చూపి బిల్లులు చేసి లక్షలాది రూపాయల ప్రజా ధనం స్వాహా అయ్యేలా చేశారు. నాయకులు వారి పొలాల్లో బోర్లు వేసుకున్నారు. ఆ బోర్లకు కూడా బిల్లులు చేశారంటే ఆయన అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మండలంలోని గాయంవారిపల్లిలో సిసి రోడ్డు వేయకున్నా రూ.7 లక్షల బిల్లు చేసి ప్రజాప్రతినిధుల ప్రాపకం సంపాదించారు. ఆ పంచాయతీలోనే కోటి రూపాయల అవినీతి జరిగిందని గ్రామ టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలోని దాసరిపల్లి, లింగంగుంట్ల, వేములపాడు, హనుమంతాపురం, వాలిచర్ల, వీరరామపురం గ్రామాల్లో కూడా పనులు జరగకున్నా బిల్లులు చేశారనే విమర్శలున్నాయి. మండలంలోని 23 పంచాయతీల టీడీపీ నాయకులు వైసీపీ పాలనలో ఏమేమి పనులు మంజూరయ్యాయి, వాటిలో ఏ పనులు చేశారనే విషయం పై మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. "గాయంవారిపల్లిలో గారడీ" షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనంతో ఇంజనీరింగ్ అధికారుల్లో కదలిక వచ్చింది. ఆ గ్రామంలోని హరిజనపాలెం నుండి పోలేరమ్మ గుడి వరకు సిసి రోడ్డు వేసేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సోమవారం షణ్ముఖ వెలుగు దినపత్రకలో వచ్చిన కథనం తో ప్రస్తుత పంచాయితీ రాజ్ ఏఈ, ఎంపిడిఓ శ్రీలతలు మంగళవారం ఆ గ్రామంలో రోడ్లను పరిశీలించారు. ఏఈ చెన్నకేశవులు హనుమంతునిపాడు మండలంలో పనుల విషయంలో భారీ అవినీతికి పాల్పడ్డారనే విమర్శలున్నాయి. వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులతో అంటకాగిన అప్పటి ఏఈ చెన్నకేశవులు టీడీపీ ప్రభుత్వం వచ్చింది కదా మీరు కూడా అక్రమాలకు పాల్పడండి...అధికారులు సహకరిస్తారంటూ ఓ టీడీపీ నాయకునికి వాట్సప్ సందేశం పంపడం గమనార్హం.వైసీపీ నేతలకు వత్తాసుగా వ్యవహరించిన ఆ ఏఈ చెన్నకేశవులు గత ఎన్నికల్లో కూటమికి మద్ధతుగా ప్రచారం చేసి తానే చంద్రబాబు సిఎం అయ్యేందుకు కృషి చేశానని చెప్పుకోవడం గమనార్హం. హనుమంతునిపాడు మండలంలో జరిగిన గ్రావెల్, సిసి రోడ్లు, ఇతర భవన నిర్మాణాల పై పూర్తి స్థాయి విజిలెన్స్ విచారణ జరపాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ







ఉండాలని, మహిళలు, పిల్లలు సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్ వి శ్రీధర్‌రావు, సింగరాయకొండ సిఐ రంగనాథ్, టంగుటూరు ఎస్ఐ పున్నరావు, సింగరాయకొండ ఎస్ఐ శ్రీరామ్, సిబ్బంది ఉన్నారు.

# అండదండలున్నాయ్ ఎవరేం చేస్తారు ?

ప్రభుత్వం ఆదేశించినా కాసులే ధ్యేయంగా యంత్రాంగం వ్యవహారం ఉంది. నాడు అట్లా... నేడు ఇట్లా... ఎప్పుడయినా మేము ఇంతే మా తీరు ఇదే అన్నట్లు ప్రభుత్వ యంత్రాంగం ఉంది. కలెక్టర్ ఇటీవల కొండపి నియోజకవర్గంలో తనిఖీలు చేసి హెచ్చరించినా క్షేత్ర స్థాయిలో లెక్క చేసే యంత్రాంగం లేకపోతే ఇక ఇసుకాసురులు, మాఫీయాకి అడ్డుకట్ట వేసే వారు ఎవరు? ఇంకా ఎంత కాలం కొండపి నియోజకవర్గం కేంద్రంగా పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక మాఫియా ముఠాల ఆటలు సాగుతాయోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. గృహ నిర్మాణ దారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా ఉచిత ఇసుక ఎప్పటికి అందుబాటులోకి వస్తుందో అర్థం కాని పరిస్థితి. ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఉచిత ఇసుక విధానం అమలు సాధ్యం అవుతుందా? గృహ నిర్మాణ అవసరాలకు, నిర్మాణ దారులకు, ప్రభుత్వ పనులకు ఉచిత ఇసుక అందుబాటులోకి వస్తుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది.



# విద్యుత్ వైరు తగిలి విద్యార్థులు సజీవ దహనం



విషయాన్ని అసెంబ్లీలోనే విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వెలుగు ప్రతినిథికి తెలిపారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు.

### మా నిర్లక్ష్యం లేదు
### విద్యుత్ శాఖ డిఈ హరిబాబు

ముగ్గురు విద్యార్థుల మృతి సంఘటనలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం లేదని డిఈ హరిబాబు తెలిపారు. అనుకోకుండా ఆ ప్రాంతంలో గాలి రావడం వల్ల విద్యుత్ వైరు తెగిందన్నారు. విద్యుత్ వైరు తెగినప్పుడు విద్యుత్ సరఫరా ఆగిపోలేదన్నారు. కానీ ముగ్గురు విద్యార్థులను విద్యుత్ వైరు తగిలినపుడు మాత్రమే విద్యుత్ సరఫరా ఆగిపోయిందన్నారు.

### సిఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్ళా
### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

తెగిన విద్యుత్ వైరు తగిలి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన

### పునుగోడు ఘటన కలచివేసింది
### రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

కనిగిరి మండలం పునుగోడు వద్ద విద్యుత్ ప్రమాదానికి గురై ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 23)
ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు డ్వామా ఏపీడీ నిర్మల దేవి తెలిపారు. మంగళవారం ఎంపిడిఓ కార్యలయంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బంది, రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. జామ, సపోట, దానిమ్మ వంటి ఉద్యాన పంటలు సాగుచేసుకోవచ్చున్నారు. అయిదు ఎకరాల పొలం, నీటి సౌకర్యం ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఈ అవకాశం ఉందన్నారు. మూడేళ్లపాటు ఉపాధి హామీ నుంచి తోటల పెంపకానికి రూ.95 వేలు అందిస్తారన్నారు. ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల ద్వారా రైతులను గుర్తించాలని సూచించారు. ఏపీవో మంత్రు నాయక్, సాంకేతిక సహకులు మల్లికార్జున యాదవ్, శ్రీనివాసులు చౌదరి, రాణి, కష్టం రాజు, గ్రామ వ్యవసాయ అధికారి డి ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు విన్నతి పత్రం అందజేసిన గూడూరు ఎమ్మెల్యే

### గూడూరుని నెల్లూరు జిల్లాలో కలపండి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 23)
అసెంబ్లీ సమావేశాలులో భాగంగా సెక్రెటరీ కార్యాలయం నందు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో మీరు యువగలం పాదయాత్రలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో పర్యటించినపుడు మా నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు మిమ్మల్ని గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపవలసినందిగా కోరినపుడు మీరు పరిగణలోకి తీసుకుని కలుపుతామని తెలిపియున్నారని తెలిపి మా నియోజకవర్గ ప్రజల కోరికను నెరవేర్చవలసినదిగా కోరారు. అనంతరం మంత్రి లోకేష్ బాబు సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుని వీలైనంత త్వరగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణం కోసం కృష్ణారావు విరాళం అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని విషయంలో క్లారిటీ వచ్చింది. ఏపీ రాజధానిగా అమరావతే ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించటంతో రాజధాని అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వడం మొదలైంది. ఈ క్రమంలోనే ఒంగోలుకు చెందిన సాయి నవీన్, నవీన్ తాతయ్య కృష్ణారావు చేతుల మీదుగా రాజధాని నిర్మాణం కోసం రూ 1,00,000 విరాళం ప్రకాశం జిల్లా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య చేతికి అందించారు. అలాగే వీరు గతంలో కూడా లోకేష్ యువగళం ప్రోగ్రాంలో వీరి వంతు అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయిలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)
పొదిలి నగర పంచాయితీలోని మున్సిపల్ కార్మికులకు 6నెలల హెల్త్ అలవెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ మున్సిపల్ కమిషనర్ పి కోరారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో కమీషనర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ఆప్కాసులో చేర్చి న 2023 సెప్టెంబర్ నుండి 2024ఫిబ్రవరి వరకు హెల్త్ అలవెన్స్ బాకాయిలు నేటికి చెల్లించలేదన్నారు. ఫలితంగా ఒక్కొక్క కార్మికుడికి 36 వేల రూపాయలు బకాయి ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె ఒప్పందం మేరకు పండుగ అలవెన్స్ 1000 రూపాయలు 6 నెలలు గడిచినా నేటికి చెల్లించలేదని అన్నారు. పెరిగిన నగర పంచాయితీ విస్తీర్ణం,జనభా కనుగుణంగా పారిశుధ్య కార్మికులు సంఖ్య పెంచుకోవడంలో పనిభారం విపరీతంగా పెరిగి తరచూ అనారోగ్యం బారీన పడుతున్నారన్నారు. 75 మంది పారిశుధ్య కార్మికులలో కొంత మందిని ఇతర పనులకు కేటాయించటంతో 50 మందితోనే పారిశుధ్య పనులు నిర్వహించాల్సి రావడం,అనారోగ్యంతో కొంత మంది సెలవు పెట్టడంతో పారిశుధ్య నిర్వహణలో ఇబ్బందులు తల ఎత్తుతున్నాయి. తక్షణం పారిశుధ్య కార్మికులు 75 మంది పనిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీతాలతో సంబంధంలేకుండా పారిశుధ్యకార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పొదిలి నగర పంచాయితీ నాయకులు డి సుబ్బయ్య, కెవి నరసింహం, బి కోటేశ్వరావులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### బిజెపి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్షంగా 9 రంగాలకు ప్రాధాన్యత నిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, అన్నదాతకు అండగా నిలుస్తూ, ముద్ర రుణాలను 10 లక్షలు నుంచి 20 లక్షల రూపాయలకు పెంచి పేద, బడుగు, బలహీన వర్గాలను ముఖ్యంగా మహిళను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా నిధులు కేటాయించడం, నీరు, విద్యుత్తు, రైల్వే , రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు ఇచ్చే విధంగా 2024 కేంద్ర బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందించడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయి ఆశాభావం వ్యక్తం చేశారు బిజెపి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్ తెలిపారు. ఈ బడ్జెట్ ఐదేళ్లకు మార్గదర్శకం అవుతుంది తద్వారా 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు దిశను చూపుతుంది దీని ద్వారా భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ముందంజలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు, ఏపీ కి ప్రత్యేక నిధులు పై రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం మరియు అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు కేటాయింపు, ఆహార భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఆంధ్రప్రదేశ్ రైతుల ఆకాంక్షలు నెరవేర్చేలా పోలవరం ప్రాజెక్టుకి కావాల్సిన నిధులు కేటాయింపు, తగిన ఆర్థిక తోడ్పాటు అందించి సకాలంలో పూర్తి చేస్తూ అన్నదాతల కష్టాలను తీర్చే విధంగా, ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం చేయడం, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామి కాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందించడం, ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ విషయంలో ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని , ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, విజినరీ లీడర్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, ఎన్డీఏ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ నేడు రాష్ట్రానికి దక్కిన బడ్జెట్ కేటాయిం పులపై భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజల ప్రకాశం జిల్లా తరపున బిజెపి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)
పొదిలిలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్దానిక మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు కమీషనర్ వైద్యసిబ్బందితో, పంచాయతీ కార్యదర్శులకు, ఎఎన్ఎమ్లకు, ఆశావర్కర్లతో సమవేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, బొధకాలు ఇలాంటి వ్యాదులన్ని దోమలు, అపరిశుభ్రత వాతవారణం వల్ల వచ్చే అవకాశాలున్నాయని ప్రతి ఒక్కరు వారి నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చుసుకోవాలని వారు కోరారు. జ్వరపిడితుల నమునాలు స్వీకరించి వారికి తక్షణమే వైద్య సాయం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరి పెద్ద బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణా, పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎమ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేస్తున్న వాహనం పట్టుకున్న అధికారులు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 23)
తడ కండ్రిగ గ్రామపంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏరియాలో వ్యాపార నిమిత్తం చెత్తను నేషనల్ హైవే రోడ్డు మీదగా చెత్త వేస్తున్న సమయంలో పట్టుకున్న అధికారులు డీఎల్ పిఓ రవీంద్ర బాబు, ఎంపీడీవో విజయ్ కుమార్ సెక్రటరీ కల గాబ్రెల్ చెత్త వేస్తున్న వాహనం యజమానికి జరిమానా వేశారు. ఇకపై ప్రైవేటు వాహనంలో చెత్త తీసుకొని వచ్చిన వారికి జరిమానా వేయబడుతుందని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 23)
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఉదయం దర్శి మండలం, గణేశ్వర పురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులో ప్రజలకు నిర్వహించిన వైద్య పరీక్షలు గురించి, వైద్యులు డా. వెంకట శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఏ ఎన్ ఎం లతో మాట్లాడుతూ, గ్రామాల్లో ఫీవర్ సర్వే చేస్తున్నారా, ఈ నెలలో ఇప్పటి వరకు ఎన్ని సార్లు ఫీవర్ సర్వే చేశారు, ఎన్ని ఫీవర్ కేసులు నమోదు అయ్యాయి తదితర వివరాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలకు వచ్చిన గ్రామస్తులు బంకా కోటమ్మ, వెంకమ్మలతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడుతూ, ఏ ఆరోగ్య సమస్యపై వచ్చారు, గ్రామంలో ఏఎన్ఎం వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా, మందులు ఇస్తున్నారా అని అడిగితెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వంగా ఉండరాదని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా ఫీవర్ సర్వే కార్యక్రమం పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట కనిగిరి ఆర్‌డిఓ జాన్ ఇర్విన్, తహసీల్దార్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమాలకు పెద్ద పీట

## - 2024-25 కేంద్ర బడ్జెట్ - ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

వికసిత్ భారత్ 2047 విజన్కు అనుగుణంగా నేడు లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ రూ.48.21 లక్షల కోట్లతో 7 సారి ప్రవేశపెట్టిన 2024-25 పూర్తి స్థాయి బడ్జెటులో అభివృద్ధి, మౌలిక వసతుల, సంక్షేమాలకు పెద్ద పీటవేశారని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

**బడ్జెటులోని ముఖ్యాంశాలు:**

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, విద్య - నైపుణ్యాభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.2.66 లక్షల కోట్లు, మహిళాలాభివృద్ధికి రూ. 3.00 లక్షల కోట్లు, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు, రైల్వేలకు రూ.2.50 లక్షల కోట్లు, పట్టణ గృహాలకు రూ.2.2 లక్షల కోట్లు, మధ్య తరగతి నివాసాలకు అభివృద్ధికి 10 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 4.54 లక్షల కోట్లు, హెూమ్ శాఖకు రూ.1.50 లక్షల కోట్లు, వైద్యానికి రూ. 89 వేల కోట్లు, విద్యుత్ కు రూ. 68 వేల కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 56 వేల కోట్లు, వాణిజ్యం %-% పరిశ్రమలకు రూ. 47 వేల కోట్లతో పాటు తదితర అన్ని శాఖలకు కూడా సముచితంగా కేటాయింపులు చేశారు. యువత కోసం ఇదు పథకాలు, 500 పెద్ద కంపెనీలలో కోటి మందికి ఉద్యోగాలు, ముద్ర రుణాలు 10 కోట్లు నుండి 20 లక్షల కోట్లకు పెంపు, 100 నగరాలలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, 12 పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు, అన్ని పంటల వుత్పత్తి మరియు మద్దతు ధరల పెంపు, పప్పు ధాన్యాలు - నూనె గింజలు - కూరగాయలు వుత్పత్తి పెంపు, ఖనిజాలు, మొబైల్స్ - రొయ్యలు - చేపలు-సోలార్ ఉత్పత్తులు - లెదర్ ఉత్పత్తులపై పన్ను, కస్టమ్ డ్యూటీలు తగ్గింపు బడ్జెటులోని తదితర ముఖ్యాంశాలకు కూడా నిధులు సముచితంగా కేటాయించారు. విభజనతో ఆర్థికలోటులో వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించి అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రత్యేక సాయంతోపాటు అవసరాన్ని బట్టి అదనపు సాయం, పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సత్వర సాయం, రాయలసీమ -ప్రకాశం -ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ - చెన్నై కారిడార్ నోడ్లకు నిధులను కేంద్ర బడ్జటులో కేటాయింపు చేసినందుకు ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్యా యత్నం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 23)

పుల్లలచెరువుకు చెందిన రాజ్ కుమార్ అనే యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించారు. మార్కాపురం ప్రైవేట్ వైద్యశాలలో బాధితుడు చికిత్స పొందుతున్నాడు. ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తు ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు రాజ్ కుమార్. కార్యాలయానికి సంబంధం లేని అలవల తిరుపతిరెడ్డి అనే వ్యక్తి తరచూ తనను వేధిస్తున్నాడని తెలిపారు రాజ్ కుమార్. అతని ఫిర్యాదుతో మార్కాపురం ఏపీడీ కార్యాలయం సిబ్బంది సైతం వేధింపులకు గురిచేస్తున్నారన్న బాధితుడు. ప్రస్తుతం రాజ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

## రాబోయే ఐదేళ్లలో 4 కోట్ల మందికి ఉపాధి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా దేశవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో 4 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. అంటే ఏడాదికి 80 లక్షల మందికి మాత్రమే ఇస్తామన్నట్లుగా అర్థమవుతుంది. 2014 ఎన్నికల సందర్భంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బిజెపి హామీ ఇచ్చింది. కానీ దేశంలో ఎక్కడా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగింది. నిరుద్యోగ నిర్మూలనకు కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలి. పెట్రోల్ ఉత్పత్తులు, నిత్యవసర వస్తువులు, తదితరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అధిక ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాం. గత ప్రభుత్వం మూడు రాజధానుల జపం చేయడం వల్ల ఏ రాజధాని అభివృద్ధి కాకుండా పోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా గుర్తించడం వల్ల కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉపయోగపడతాయని భావిస్తున్నాం. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా, పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తి చేస్తామనడం వల్ల ప్రయోజనం లేదు. పోలవరం నిర్వాసితులకు ఇవ్వవలసిన దాదాపు రూ.33 వేల కోట్ల ప్యాకేజీకి తగు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. వెనకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి బుందేలండ్ తరహా ప్యాకేజీ ఇస్తే తప్ప ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం లేదు. చెన్నై కారిడార్, హైదరాబాద్ బెంగళూరు క్యారిడేర్ల విషయంలో ఆయా ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ హబ్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తే కొంతమేరకు ఉపాధి లభించే అవకాశం ఉంది. ఏదేమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హెూదాకు జెడి(యు) నేత నితీష్ కుమార్ తో కలిసి కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సాధించుకునేందుకు సన్నద్ధం కావాలని కోరుతున్నాం.

# కేంద్ర ఆర్థిక శాఖ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం

## బిజెపి బాపట్ల ఇన్‌చార్జి పీవీ కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 23)

ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, మధ్య తరహా పరిశ్రమలపై ఈ బడ్జెట్‌లో దృష్టి పెట్టాం.. నాలుగు కోట్ల యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి.. ఈ బడ్జెట్‌తో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నాం.. సమ్మిళిత అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట.. యువతకు ఐదు ఉద్యోగ పథకాలు.. 4 కోట్ల మందికి స్కిల్ పాలసీ.. కోటి మంది రైతులకు సహజ సేద్యంపై శిక్షణ.. కూరగాయల ఉత్పత్తి, సరఫరాకు ప్రత్యేక చర్యలు. లోక్‌సభలో 2024-25 వార్షిక బడ్జెట్.. విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు.. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు.. వ్యవసాయం డిజిటలైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమం.. 400 జిల్లాల్లో అమలు.. మూడు స్కీంల ద్వారా ఉద్యోగ కల్పన.. కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారి కోసం ఈపీఎఫ్‌వో పథకం.. వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు.. 20 లక్షల మంది యువత శిక్షణకు సరికొత్త కార్యక్రమం.. మహిళలనైపుణ్య అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు. ఆహార, ఇంధనేతర ద్రవ్యోల్బణం 3.1 శాతానికి పరిమితమైంది.. దేశవ్యాప్తంగా అన్ని పంటలకు మద్దతు ధరలను గణనీయంగా పెంచాం.. కనీసం 50 శాతం మిగులు ఉండేలా మద్దతు ధరలు సవరించాం.. ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతూ 4 శాతానికి చేరనుంది.. నాలుగు అంశాలపై మధ్యంతర బడ్జెట్‌లో దృష్టి పెట్టాం..ప్రధానమంత్రి అన్నయోజన పథకాన్ని ఐదేళ్లు పొడిగించాం.. ఉద్యోగం, స్కిల్, ఎంఎస్‌ఎంఈలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి పూర్వోదయ పథకం.. బీహార్, ఏపీలోనూ పూర్వోదయ పథకం అమలు.. గంగానదిపై మరో రెండు బ్రిడ్జీలు.. ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణ.. బడ్జెట్‌లో బీహార్‌కు పెద్దపీట.. బీహార్‌కు ఎక్స్‌ప్రెస్‌వేలు, రహదారులు.. ప్రతి ఏటా 25 వేల మంది విద్యార్థులకు శిక్షణ.. ఉన్నత విద్య చదివే వారికి 10 లక్షల వరకు విద్యారుణం.. ప్రతి ఏటా లక్ష మందికి విద్యా రుణం.. మూడు శాతం వడ్డీతో విద్యారుణం. బడ్జెట్ కొత్తగా 3 కోట్ల పీఎం అవస్ యోజన ఇళ్ల నిర్మాణం,బడ్జెట్ ముద్ర రుణాల పరిమితి 20 లక్షలకు పెంపు,బడ్జెట్ పేదలు,మహిళలు,రైతులు,యువత లక్ష్యంగా ప్రత్యేక పథకాలు అంటూ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఎంతో సంతోషంగా ఉందని బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌కి ప్రజల తరపున బాపట్ల బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టిన కలెక్టర్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 23)

ఒంగోలు-కర్నూలు రహదారిలోని చీమకుర్తి మండలం మర్రిచెట్ల పాలెం, బూదవాడ గ్రామాల వద్ద దెబ్బతిన్న రోడ్డును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రహదారులు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు మరమ్మతు పనుల ఎస్టిమేషన్స్ తదితర వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక కోటి 70 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, లో లెవెల్ లో రోడ్డు ఉన్నందున సుమారు రెండు అడుగుల మేర లెవలింగ్ చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి ఉందని ఎస్ఈ దేవానందం, జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా ప్రధాన రహదారుల్లో ఒకటైన ఈ రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, ఈఈ గోపి నాయక్, డిఈ అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో సరిపూడి సుజుకి నూతన షోరూం ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

నూతన సాంకేతిక, అదునాతన సౌకర్యాలతో, అనుభవం గల సిబ్బందితో నూతన స్వంత భవనం నిర్మించి, ఒంగోలు మరియు పరిసర గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని సరిపూడి సుజుకి అధినేత సరిపూడి అనిల్ చెప్పారు. కస్టమర్ అందరూ ఈ అవకాశం ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజుకి కంపెనీ అధికారులు, కస్టమర్స్, స్టేట్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్, దాయనేని ధర్మ, లోకల్ మెకానిక్ సోదరులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సరికొత్త స్కూటర్ ను లాంచ్ చేసారు. సరిపూడి సుజుకి నూతన షోరూం నందు కల ఫెసిలిటీస్ ను చూసి అందరూ సంతోషం వ్యక్తపరిచారు. మంగళవారం నుంచి సేల్స్, సర్వీస్, స్పేర్స్ అందుబాటులో ఉంటాయని సరిపూడి సుజుకి అధినేత తెలిపారు.

## నాటు సారా స్థావరంపై అధికారులు దాడులు

### బెల్లం ఊట ధ్వంసం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 23)

మండలంలోని కొంగలవీడు గ్రామ సమీపంలో మంగళవారం రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్న నాటు సారా స్థావరంపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసార తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను అధికారులు ధ్వంసం చేశారు. అలానే 20 లీటర్ల నాటుసారాను 30 కేజీల బెల్లాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాటుసార తయారు చేస్తున్న వ్యక్తిని గుర్తించామని ప్రస్తుతం ఆ వ్యక్తి పరారీలో ఉన్నట్లుగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ కొండారెడ్డి వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కేంద్ర సహాయమంత్రి పెమ్మసానితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

## జిల్లాలో గ్రామీణ ప్రాంత రహదారుల బాగుకు విజ్ఞప్తి

## సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 23)

నెల్లూరు జిల్లాలో పంచాయత్ రాజ్ శాఖ పరిధిలోని చాలా రోడ్లు గత ఐదేళ్లుగా ఎలాంటి నిర్వహణ లేక తీవ్రంగా దెబ్బతిన్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డిగారు.. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. రహదారుల నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో రోడ్లు దెబ్బతిన్నాయని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ, మండల స్థాయి, జిల్లా స్థాయిలో వైద్యం, విద్య మరియు ఇతర అవసరాలు, రవాణాకు సంబంధించి గ్రామీణ ప్రజలకు ఈ రహదారులు ఎంతో ఉపయుక్తమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులైన వరి, మొక్కజొన్న, హార్టికల్చర్, ఆక్వాకల్చర్ మరియు సముద్ర ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడానికి గ్రామీణ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. అలాంటి రహదారులను బాగు చేసి జిల్లా ప్రజల అవస్థలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ రహదారులు తీర ప్రాంత గ్రామాలకు రవాణా సదుపాయాన్ని అందిస్తాయని, అనేక గ్రామాలు బంగాళాఖాతం సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్నందున, తుఫానుల సమయంలో ఈ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. కాబట్టి గ్రామీణ ప్రాంత రహదారులను బాగు చేసి జిల్లా, కోవూరు ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారుల బాగుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వెనుకబడ్డ జిల్లాగా ప్రకటింపజేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 23)

రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రకాశం జిల్లాను వెనుకబడ్డ జిల్లాగా గుర్తింపజేసి కేంద్ర బడ్జెట్లో ప్రకటింపజేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జిల్లా, యర్రగొండపాలెం ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజల ఆశలను, ఆకాంక్షలను గాలికొదిలేసిన కేంద్ర బడ్జెట్

## సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ ప్రకటన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024–25 సంవత్సరానికి సంబంధించి 47.65లక్షల కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ మెజారిటీ ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించుకోకుండా గాలికి వదిలేసింది. వ్యవసాయాన్ని, ఉపాధిహామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసింది. ఇది అన్ని వర్గాలకు సంతృప్తినిచ్చే బడ్జెట్గా ఎన్డీఏ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం. దాదాపుగా బడ్జెట్ ఆదాయంలో 19 శాతం వడ్డీలు చెల్లించడానికే సరిపోతుంది. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు కూడా తీరని అన్యాయం జరిగింది. విభజన హామీ చట్టాల్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఆందోళనలు, పోరాటాలు చేసినా విభజన హామీల ప్రస్తావన ఈ బడ్జెట్లో కనీసంగా లేదు. కాకపోతే బీహార్ జనతాదళ్ (యు), ఆంధ్రలో (టిడిపి)లపై నేడు కేంద్రప్రభుత్వం ఆధారపడి వున్నందున కొన్ని వరాలను మాత్రం ప్రకటించింది. బీహార్ జనతాదళ్ (యు) నాయకులు నితీష్ ప్రత్యేకహోదా కావాలని నోరెత్తినందున వారికి కొన్ని ప్రత్యేక కేటాయింపులు జరిగాయి. ప్రత్యేకహోదాను సాధించడంలో ఆంధ్రలో తెలుగుదేశం, వైసిపి పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. నరేంద్రమోదీకి లొంగి వ్యవహరిస్తున్నాయి. వ్యవసాయాదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్రమోదీ దానికి తగిన



విధంగా వ్యవసాయరంగానికి బడ్జెట్లో కేటాయింపులు కేటాయించలేదు. బడ్జెట్లో 20 శాతం నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించాలని గతంలో వ్యవసాయ నిపుణులు అనేక మంది సూచనలను కూడా చేసారు. కాని కేంద్రప్రభుత్వం నేటికీ పట్టించుకోవడం లేదు. వ్యవసాయరంగంలోకి ప్రభుత్వ పెట్టుబడులను పెంచడం, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు కొనుగోలు, రైతులకు ఉచిత విద్యుత్ తదితర అంశాలకు సబ్సిడీలు వాటికి కేటాయింపులు పెద్దగా ఇవ్వలేదు. అలాగే రైతులకు భరోస కల్పించడానికి కనీస మద్దతు ధరల (ఎం.ఎస్.పి) ప్రస్తావన కూడా ఈ బడ్జెట్లో లేకపోవడం వికసిత్ భారత్కు ఏ మాత్రం దోహదపడదు. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ను ప్రవేశపెట్టాలని కూడా సి.పి.ఐ(ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి, పోలవరానికి సహాయం చేస్తామని ఈ బడ్జెట్లో కొన్ని నిధులను కేటాయించారు. తప్ప విభజన హామీ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పలేదు. కేంద్రప్రభుత్వాన్ని నిలదీయకుండా, మన హక్కులకోసం గళమెత్తకుండా ఆంధ్రకు ఏమీ సాధించలేమని నూతన ప్రభుత్వం గుర్తించాలి. ఈ బడ్జెట్లో పాత పన్నుల విధానంలో మార్పులు చేయలేదు. కొత్త పన్నుల విధానంలో కొన్ని మార్పులు చేసినందున ఉద్యోగ వర్గాలకు పెద్దగా ప్రయోజనం చేకూరదు. పాత పెన్షన్ విధానం ప్రస్తావన లేదు. విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలని విద్యార్థి, ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ నేడు 3.26 శాతం నిధులను మాత్రమే కేటాయించింది. అన్ని రాష్ట్రాలకు నిధులు శాస్త్రీయ పద్ధతిలో కేటాయింపులు చేయాలని కూడా సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సీహెచ్.వెంకటేశ్వర్లు, చిటిపాటి వెంకటేశ్వరు డిమాండ్ చేసారు.

---

# అభివృద్ధికీ పెద్ద పీట వేసిన కేంద్ర ప్రభుత్వం

## బిజేపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)



ఈ నెల23వ తేదీన లోక్సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 - 2025 ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ అభివృద్ధికీ, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశారని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు. గత ఐదేళ్ల నుంచి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని ఆంధ్రప్రదేశ్ కు ఈ సారి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం చాలా శుభ పరిణామన్నారు. తనకు చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు రు. 11.11 లక్షల కోట్లు, మహిళాభివృద్ధికి రు. 3.00 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రు. 2.66 లక్షల కోట్లు కేటాయించారు. యువతకు 500 పెద్ద కంపినీలలో కోటి ఉద్యోగాలకల్పన, ముద్ర రుణాలు రు.10 కోట్ల నుండి రు. 20 కోట్లకు (పెంపు) పెంచడం తదితర ముఖ్య విభాగాలకు నిధులు సంతృప్తి కరంగా కేటాయించారు. ఆంధ్రప్రదేశ్కు ఈసారి కేంద్రం భారీగా నిధులు కేటాయించడం పట్ల నేను హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. గౌరవ ప్రధానమంత్రి మోడీ ఇళ్లు లేని పేదలకు "ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన" క్రింద ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, ఇందుకు గాను అర్బన్ హౌసింగ్ కోసం రు. 2.2 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామం. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి రు. 15 వేల కోట్లు ప్రత్యేక సహాయంతో పాటు... అవసరాన్నిబట్టి అదనంగా సాయం చేయనున్నట్లు పేర్కొనడం... అలాగే ఆంధ్రుల జీవననాడి పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సత్వర సహాయం, రాయల సీమలో భాగమైన (అనుసంధానం అయిన) వెనుకబడిన ప్రకాశం జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకీజీ, పారిశ్రామిక అభివృద్ధికీ ప్రత్యేక నిధులు, విశాఖ - చెన్నై కేరిడార్ లకు నిధులు కేంద్ర బడ్జెట్లో కేటాయింపజేసినగౌరవ ప్రధాన మంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇందుకు తీవ్రంగా కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

---

# 58 మంది ఉద్యోగాలకు ఎంపిక








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 23)

జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో పేటియమ్, "భారత్ ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ లిమిటెడ్" (ఇండసిండ్ బ్యాంక్), రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, బ్యాంకింగ్, లోన్ ఆఫీసర్, లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్, సెక్టార్ లలో వివిధ రకాల ఖాళీలను భర్తీచేయుటకు ఏదైనా విభాగంలో ఐ.టి.ఐ, డిప్లమో, టెన్త్, ఇంటర్మీడియేట్ ఏదైనా డిగ్రీ, పీజీ చదువులు పూర్తి చేసిన వారికి ఇంటర్వ్యూలు జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు నందు ఈ నెల 23వ తేదీన (మంగళవారం) మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ మినీ జాబ్ మేళాకు 387 మంది హాజరు కాగా అందులో 58 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, 126 మంది రెండో రౌండ్ ఎంపికయ్యారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు రూ.14,500 నుంచి రూ.21,000 వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని టి. భరద్వాజ్ , జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆంధప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పక్రాశం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవితేజ యాదవ్, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, జూనియర్ ఎంప్లాఎమ్మెంట్ అధికారులు ఎస్. ఇందిరా దేవి, టి.జె.రాజా రావు, యంగ్ ప్రొఫిషనల్ డి. రమేష్ బాబు పాల్గొన్నారు.

---

# తొమ్మిదో రోజుకు చేరుకున్న ఎంప్లాయిస్ యూనియన్ దీక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)

పొదిలి డిపోలో యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక కక్ష సాధింపు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ తలపెట్టిన నిరసన కార్యక్రమాలను 9వ రోజు రిలే నిరాహార దీక్షలను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రీజన్ కమిటీ పొదిలి డిపోలో నిరాహార దీక్షలను విరవింపజేసి ఈ ఉద్యమ కార్యచరణ రీజినల్ కమిటీ బాధ్యత తీసుకుని ఆర్ ఎం గారికి పొదిలి డిపోలోని సమస్యలపై మెమోరాండం ఇచ్చి కార్యాచరణ కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు నిరాహార దీక్షలో కూర్చున్నటువంటి యు నాగేశ్వరరావు కండక్టర్కి రీజనల్ అధ్యక్షులు పోలయ్య , ఎంజే జిలాని కండక్టర్కి రీజనల్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి , ఐఎస్ రావు డ్రైవర్ కి జోనల్ జాయింట్ సెక్రెటరీ బెజవాడ రవి, టి గంగయ్య డ్రైవర్కి, రాష్ట్ర మెయిం టెనెన్స్ కార్యదర్శి కొండలు, నిమ్మరసం ఇచ్చి నిరసన కార్యక్రమాన్ని విరివిం పజేశారు. పొదిలి డిపోలోనే సమస్యలపై మాట్లాడి ఈ సమస్యలు పరిష్కరించేంత వరకు ఎంత దూరమైనా వెళ్తామని సమస్యలు పరిష్కరించేంత వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చి పొదిలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ చేపట్టిన నిరాహార దీక్షలను విరమింప చేశారు.

# ఖైదీలు, జైలు సిబ్బందికి గుండె, కంటి సమస్యలపై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 23)

జిల్లా జైలు, ఒంగోలు నందు జైలు పర్యవేక్షణాధికారి వరుణారెడ్డి చైతన్య కార్డియక్ సెంటర్ , స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో జైలు లోని ఖైదీలకు, జైలు సిబ్బందికి కళ్ళు, గుండె ఆరోగ్యమునకు సంబంధిచిన అవగాహన సదస్సు, వైద్య పరీక్షలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గుండె చికిత్స వైద్యులు డా.శివ కృష్ణ సీపీఆర్ చేసే విధానమును వివరించి ప్రతీ ఒక్కరికి సీపీఆర్ విధానము తెలుసుకోవడం అవసరం అని అన్నారు. ఖైదీలు, సిబ్బందిచే సీపీఆర్ చేయించి వారికి పూర్తి అవగాహనా కల్పించారు. అనంతరం పర్యవేక్షణాధికారి మాట్లాడుతూ ఖైదీల ఆరోగ్యం దృష్ట్యా సిబ్బందికి, ఖైదీలకు ఈ సీపీఆర్ విధానం అవసరం అని అన్నారు. అందుకోసం ఒంగోలు రెడ్ క్రాస్ ద్వారా ప్రతి ఒక్క సిబ్బందికి సీపీఆర్ సర్టిఫైడ్ కోర్స్ శిక్షణ అందించి యున్నామని తెలిపారు. అనంతరం అందరికి కంటి పరీక్షలు, గుండె పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో రెండు హాస్పిటల్స్ వైద్య సిబ్బంది, జైలు మెడికల్ ఆఫీసర్ బ్రహ్మ తేజ, జైలర్ వి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను గుర్తించి ప్రత్యేక సాయం చేస్తామని ప్రకటించటం హర్షణీయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వెనుకపడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను గుర్తించి ప్రత్యేక సాయం చేస్తామని ప్రకటించటం హర్షణీయమని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డికి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు తెలిపారు.

# అధికారంలో నుంచి దిగిపోయాక నీతులు మాట్లాడటం కాదు జగన్

## టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బ తిన్నాయని, హత్యలు పెరిగిపోతున్నాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ అన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ గడిచిన 5 సవంత్సరాల కాలములో బడుగు, బలహీన వర్గాల ప్రజలను చంపి డోర్ డెలివరీ చేసిన, వ్యభిచారాలు చేసిన, గంజాయి మత్తులో యువత చేస్తున్న ఘోరాలు, గొంతులు కోసి చంపినా, నీ పార్టీ నాయకుల వాళ్ళ వల్ల ముస్లిం సోదరులు సలాం, మిస్బాఆత్మహత్యలు చేసుకున్న,అక్రమ కేసులు పెట్టిన, భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, సహజ వనరులను దోచేసిన చూసి చూడనట్టు వదిలేసి ఇప్పుడు ప్రజలు అధికారంలో నుంచి దింపేసాక, అసెంబ్లీలో ప్రస్తుత ప్రభుత్వం గతములో జరిగిన అవినీతి గురించి లేవనెత్తితే సమాధానం చెప్పే దైర్యం లేక పారిపోయే దానికి దారులు వెతుకుంటూ, ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసే పరిస్థితికి వైస్సార్సీపీ పార్టీ నాయకులు వచ్చారు. మూడు రోజుల క్రితం వినుకొండకు చెందిన ఇద్దరు వైస్సార్సీపీ కి చెందిన నాయకుల మధ్య గంజాయి గురించి జరిగిన హత్యను అడ్డం పెట్టుకొని , తెలుగుదేశం పార్టీ హత్యా రాజకీయా లకు పాల్పడుతోందని , రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బ తిన్నాయని గవర్నర్ గారికి కంప్లైంట్ ఇవ్వడం, ఢిల్లీకి వెళ్లి మరి ధర్నా చెయ్యాలని అనుకుంటున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు, రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడు, జగన్ సొంత బాబాయి వై ఎస్ వివేకానంద రెడ్డి గారి హత్య జరిగి నేటికీ 6 సవంత్సరాలు కావస్తున్నా మాట్లాడకపోవడం సొంత చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకా కనీసం అసెంబ్లీలో గవర్నర్ గారి ధన్యవాద తీర్మానానికి కూడా హాజరు అవ్వకుండా జగన్ మోహన్ రెడ్డి, వైస్సార్సీపి ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు ఢిల్లీకి వెళ్లడం ఆయన ఫ్యాక్షనిజంకు నిదర్శనమన్నారు. అధికారంలో వున్నప్పుడు విచ్చల విడిగా భూ కబ్జాలు చేసి, నాసిరకం ఎరువులు తయారు చేసి రైతులను మోసం చేసి, ఇసుకను మరియు సహజ వనరులను అడ్డంగా వైస్సార్సీపీ నాయకులు దోచేసిన, తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి, రాష్ట్ర అభివృద్ధిని, ప్రజలను గాలికి వదిలేసిలి నిన్నట్టి రోజున ప్రెస్ మీట్ పెట్టి, నేడు ఏదో జరిగిపోతోంది అని నీతులు చెప్తున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహనరెడ్డి మీరు ఎంత మొత్తుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షణీయం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23):

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ను అందించిందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.ప్రకాశం జిల్లాను వెనకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశంను చేర్చుతానని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చారు- ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తెచ్చారు. బడ్జెట్లో ప్రకాశం జిల్లాకు ప్రాధాన్యం దక్కడం శుభసూచికం - జిల్లా అభివృద్ధికి కేంద్ర తోడ్పాడు ఎంతో ఉపకరిస్తుంది. ప్రధాని, కేంద్రానికి ప్రకాశం జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# జీవీ శేషు విగ్రహానికి పలువురి నివాళి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ జీవి శేషు 8వ వర్ధంతి సందర్భంగా కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న జీవి శేషు విగ్రహానికి ప్రముఖ వైద్యులు కామేపల్లి సీతారామయ్య, కామేపల్లి చంద్రశేఖర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జీవి శేషు మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల సమస్యల పట్ల నిబద్ధతగా పనిచేసేవాడని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు, ఆయన కుమారులు గుర్రాల రాజ్ విమల్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ల వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, సింగరాజు రాంబాబు, మంత్రి శ్రీనివాసరావు, బండారు మదన్, సురేష్, దాయినేని ధర్మ, కపిల్ భాష, చప్పిడి వెంగళరావు, చిరంజీవి, జీవి శేషు అభిమానులు పాల్గొన్నారు.

# దర్గా సెంటర్‌లో పారిశుధ్య కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 23)
ఉలవపాడు మండల గ్రామ పంచాయితీ పరిధిలోని మెన్ రోడ్డు దర్గా సెంటర్లో డ్రైనేజ్ కాలువలు, చెత్తా చెదారంతో పూడుకుపోయాయి. అందువలన ఆ దుర్గాంధంతో ప్రజలు వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారు. దానిని గమనించిన పంచాయితీ కార్యదర్శి బోసి విజయమ్మ, సర్పంచ్ యం.నాగలక్ష్మి దగ్గర ఉండి పంచాయితీ పారిశుధ్య కార్మికులు కాక ప్రవేటు పారిశుధ్య కార్మికులను పెట్టి శుభ్రము చేయించారు. దానికి అక్కడ ప్రజలు కొంతైనా దోమలబెడద నుండి రోగాల బారి నుండి విముక్తి పొందవచ్చన్నారు. తమ సంతోషం వ్యక్తపరిచారు. అంతేగాక కార్యదర్శి, సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి



## అదనపు కమిషనర్ శర్మద

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని డివిజనుల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అదనపు కమిషనర్ శర్మద ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని వివిధ డివిజనుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శర్మద మంగళవారం పర్యవేక్షించారు. స్థానిక ఆదిత్య నగర్, రాంజీ నగర్, చిల్డ్రన్ పార్కు ప్రాంతాల్లో చెత్తను తరలిస్తున్న నగర పాలక సంస్థ ట్రాక్టర్‌ల డ్రైవర్లతో మాట్లాడారు. మద్రాస్ బస్టాండ్ ఏ.సి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వివిధ సూచనలు జారీ చేశారు. రోడ్డు వెంబడి ఉన్న యాచకుని మృతదేహాన్ని గుర్తించిన అదనపు కమిషనర్, పోలీసు విభాగం వారికి సమాచారం అందించి, మృతదేహాన్ని తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సోమశేఖర పురం, పొగతోట ప్రాంతంలో పర్యటించి వివిధ ప్రాంతాల్లో పేరుకున్న చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త తరలింపు వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు వెంకటేశ్వర్లు, శేషయ్య, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కందులకు కాటూరి ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 23)
వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చి నిధులు వచ్చేలా చూసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డికి మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన జిల్లాగా చేర్చటం వలన రైతులుకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రతి దానిలో సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ బడ్జెట్‌తో ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ బడ్జెట్‌లో అభివృద్ధి, మౌలిక వసతుల, సంక్షేమాలకు పెద్ద పీటవేశారన్నారు. విభజనతో ఆర్థిక లోటులో వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించి అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయంతోపాటు అవసరాన్ని బట్టి అదనపు సాయం, పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సత్వర సాయం, రాయలసీమ -ప్రకాశం -ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేంద్ర బడ్జటులో కేటాయింపు చేసినందుకు ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 23)
మండలంలోని పలు గ్రామాలను మంగళవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కొత్తపల్లి పంచాయతీని సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్ కూడా చేయాలని సూచించారు. డ్రెయిన్‌ను శుభ్రం చేయడాన్ని ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్యానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. కొత్తపల్లి పంచాయతీలో ఫీవర్ సర్వేపై ఆరా తీశారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంపీడీవో చందన పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతికోసం ప్రార్థనలు చేయాలి

## ఒంగోలు షెకేము ప్రార్థన మందిరంలో సంఘ కాపరులు సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)
దేశంలో, రాష్ట్రంలో శాంతి విరా జి ల్లాలని,శాంతి సామరస్యాలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని కోరుతూ ప్రతి క్రైస్తవుడు ప్రార్థన చేయాలని ఒంగోలు టౌన్ డినామినేషన్ యూనియన్ చర్చస్ ప్రసిడెంట్ పాస్టర్ ఐజాక్ బాబు, సెక్రటరీ పాస్టర్ భగవాన్ దాస్ పిలుపునిచ్చారు. ఒంగోలు సుజాతనగర్ లోని షకేను ప్రార్థన మందిరంలో బ్రదర్ బి బి రాజు ఆధ్వర్యంలో నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి 150 మంది దాకా సంఘ కాపరులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో టౌన్ డినామినేషన్ యూనియన్ చర్చెస్ బలోపేతానికిప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దైవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా ప్రతి సంఘ కాపరి కృషి చేయాలని పేర్కొన్నారు. నెలవారీ జరిగే యూనియన్ సమావేశాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలని సంఘ కాపరులకు సూచించారు. సంఘ పెద్దలు యోబు, జకర్యా, కృపారావు, డేవిడ్, శ్రీనివాసరావు, రమణ,రవికుమార్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు వరాలు ప్రకటించడం హర్షణీయం

## బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 23)
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షణీయమని బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్‌ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి అన్నారు. కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ను అందించిందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. విభిన్న ఏజెన్సీల సహకారంతో నిధులు సమకూర్చుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రకాశం జిల్లాలో కరువు పరిస్థితులను వివరించి వెనుకబడిన జిల్లాగా ప్రకటిం చడానికి కీలక పాత్ర పోషించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి గారికి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అలానే ముందు ముందు ప్రకాశం జిల్లాకు అన్ని విధాల నిధులు సమ కొచ్చి ప్రకాశం జిల్లాను ఆదుకుంటారని బీజెవైయం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవి రెడ్డి తెలిపారు.

# చట్టవ్యతిరేక, అసాంఘిక, అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 23)

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**గంజాయి వంటి నిషేదిత మత్తు పదార్థాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా ఉపేక్షించేది లేదు**

**మహిళలు, విద్యార్థినులపై వేధింపులు, అసభ్యకర మాటలు,**

**ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు**

**సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు పోస్ట్ చేస్తే ఐటీ యాక్ట్ ప్రకారం చర్యలు**

జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేక, అసాంఘిక, అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నగర శివారుల్లో ఉండే ఫామ్ హౌజ్‌లు, గెస్ట్ హౌస్‌లు, రిసార్ట్స్, లాడ్జిలు, హెూటల్స్ మరియు రిక్రియేషన్ క్లబ్ ల్లో నిబంధనలకు విరుద్ధంగా క్రాస్ మసాజ్, వ్యభిచారం, పేకాట, గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసేవారు, రిసీవ్ చేసుకునే వారితో పాటు లోకల్ పెడ్లర్స్ వారికీ లింకై ఉన్న నిందితులను, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలని సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లాలో ఎవరైనా గంజాయి వంటి నిషేదిత మత్తు పదార్థాలు రవాణా చేసినా , విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా జీవనానికి, ప్రజాశాంతికి భంగం వాటిల్లే విధంగా బహిరంగ ప్రదేశాలలో, జనావాసాల్లో మద్యం సేవిస్తున్న వారిపై, విద్యా సంస్థలు, బస్ స్టాప్‌లు, లేడీస్ హాస్టల్స్ , దేవాలయాలు, పార్కులు, సినిమా హాల్స్, రోడ్ల మీద మహిళలు, విద్యార్థినులపై వేధింపులు, అసభ్యకర మాటలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మెడికల్ షాపులు డ్రగ్స్, కాస్మోటిక్స్ యాక్ట్ నియమ నిబంధనలు అనుసరిస్తూ నిర్వహించాలని, మందులకు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించుకోవాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కాలం చెల్లిన మందులు, అక్రమ, నిషేధిత మత్తు మందులు అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎవరైనా అవాస్తవాలు, వదంతులు, దుష్ప్రచారాలు, వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారిపట్టించే సమాచారం, వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేసినా, కుల, మత, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా ప్రవర్తించినా వారిపై, అడ్మిన్‌లపై ఐటీ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు అసాధారణ, ట్యాంపరింగ్ (ఫలానా వారి తాలూకా) నెంబర్ ప్లేట్లు వాడరాదని, నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, భయంకరమైన సౌండ్స్ వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్‌లు, సైరన్స్ అమర్చి శబ్ద కాలుష్యం సృష్టించడమే కాకుండా ఇతర వాహనదారులు, ప్రజలకు అసౌకర్యాన్ని, భయాన్ని కల్గిస్తే చర్యలు తప్పవని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వరాదని, అతి వేగం, మద్యం సేవించి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించవద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112, 100 నెంబర్‌కు, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా









(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 23)

ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి దర్శిలో గల ఒంగోలు బ్రాంచ్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్‌ను, దర్శి బ్రాంచ్ కెనాల్ నుంచి దర్శి చెరువుకు నీరు సరఫరా చేసే పంపు హౌస్‌ను పరిశీలించి, వాటర్ లభ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దర్శి చెరువును, తాగునీటి సరఫరాకు సంబంధించిన ఫిల్టర్ బెడ్ యూనిట్‌ను , రాపిడ్ శాండ్ ఫిల్టర్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దర్శి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం దర్శి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిర్దేశించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కురిచేడు మండల పరిధిలో ఉన్న దర్శి బ్రాంచి కెనాల్ హెడ్ రెగ్యులేటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలి, ఆర్డిఓ జాన్ ఇర్విన్ , దర్శి నియోజకవర్గం ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, దర్శి తహసీల్దార్ సుజాత, కురిచేడు తహసీల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాభిమునిపాడు, గజ్జలకొండ-2 సచివాలయాల్లో అధార్ క్యాంపులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 23)

మార్కాపురం మండలం కోలాభిమునిపాడు, గజ్జలకొండ-2 సచివాలయంలో అధార్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్క్ ప్రభుత్వం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని ఈ క్యాంప్ ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ గ్రామాల ప్రజలు ఆధార్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొని బయోమెట్రిక్ అప్‌డేషన్, అడ్రస్ కరెక్షన్, ఆధార్-మొబైల్ నంబర్ లింక్, ఇతర ఆధార్ అప్‌డేషన్‌లతో సహా పలు సేవలను వినియోగించుకున్నారు. గజ్జలకొండ2లో 27 మంది సభ్యులు, కోలభిమునిపాడులో 30 మంది సేవలను వినియోగించుకున్నారు. కొలభీముని పాడు సచివాలయాన్ని సందర్శించిన మార్కాపూర్ సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆధార్ క్యాంపుపై ఆరా తీశారు. జమ్మనపల్లి ఎస్టీ ఆవాసాల ప్రజల కోసం రేపు 24.07.24 జమ్మనపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఆధార్ క్యాంపు, తురుపుపల్లి ప్రజల కోసం గజ్జలకొండ2 సచివాలయంలో ఆధార్ కేంద్రం కొనసాగుతోంది. సదరు గ్రామ ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో తోట చందన తెలిపారు.

# కనిగిరి విద్యుత్ షాక్ ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి తీవ్ర దిగ్భ్రాంతి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 23)

కనిగిరి మండలం పునుగోడులో విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో యువకులు చనిపోవడం తనను కలిచివేసిందని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం చెల్లిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు.

# పండ్ల తోటల పెంపకంలో రైతులు అవగాహన పెంచుకోవాలి



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 23)

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయంగా పండ్ల తోటలు పెంచడంలో మెలుకువలు తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని ఏపీడీ వెంకట స్వామి రైతులకు పిలుపు ఇచ్చారు. మంగళవారం జరుగుమల్లి మండలంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు లకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిడి బి.అర్జునరావు పాల్గొంటూ గ్రామాలలో రైతులు సాంప్రదాయ వ్యవసాయంతో పాటు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నా యంగా ఉద్యాన పంటలు సాగు వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జల జాక్షీ, ఎఓ యుగంధర్, ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష, ఎపిఓ నాగరాజు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, రైతులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలాల్లో కేబుల్ వైర్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అగ్రహారం రైతులు

## సోషల్ మీడియా కథనం పై స్పందించిన మద్దిపూడి విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 23)

మండలంలోని కెల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జీ అగ్రహారం ఒంగోలు వయా పొదిలి హైవే ఆర్అండ్‌బీ రహదారి పక్కన 11 కేవీ విద్యుత్ లైన్ లకు కేబుల్ వైర్లు లాగడంతో వర్షాల కారణంగా కేబుల్ వైర్లు కిందకి జారి వేలాడుతూ ఉండడంతో రైతులు వ్యవసాయం కోసం పొలాల్లోకి ట్రాక్టర్లతో వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని అగ్రహారం రైతులు వాపోతున్నారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మద్దిపూడి విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణరెడ్డి స్పందించారు. మంగళవారం ఒంగోలు వైపు నుంచి పొదిలి వైపుకు వెళ్లే విద్యుత్ స్తంభాలకు ప్రైవేట్ కేబుల్ వైర్లు రైతులకు ఇబ్బందికరంగా లేకుండా విద్యుత్ స్తంభాల పైకి వైర్లు ఏర్పాటు చేశారు. దీంతో వ్యవసాయ ట్రాక్టర్లకు ఇబ్బంది లేకుండా పోయింది. సిబ్బంది ద్వారా ఆ కేబుల్ మరమ్మతులు వేగవంతంగా చేపట్టారు. ఇకపై రైతులకు కేబుల్ వైర్ల సమస్య పోయిందని ఆయన తెలిపారు. దీంతో ఏఈ రామకృష్ణారెడ్డికి మండల టిడిపి సీనియర్ నాయకులు రమేష్ చౌదరి, మరి కొందరు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# దొరవారిసత్రం ఎన్ఎస్‌బీ ఫ్రెండ్స్ టీం ఆధ్వర్యంలో భోజనం పంపిణీ

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 23)

ఎన్ ఎస్ బి ఫ్రెండ్స్ టీం వారి ఆధ్వర్యంలో మంగళవారం దొరవారిసత్రం మండలం కృష్ణాపురం వద్ద ఉన్న మహీర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కనెక్ట్ విత్ హాండ్స్ ఆర్గనైజర్ అయినటువంటి ఎంట్రపాటీ నిఖిల్, , వారి టీం రంజిత్, మేరిగా నాగార్జునలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంస్థ ద్వారా ఇంకా ఎన్నో సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంస్థలో మాతో చేతులు కలిపి పాల్గొనేవారు 8074210779 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.






# ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ధన్యవాదాలు

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక నిధులు కేటాయించిన భారతప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉందని, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ప్రకటించారని, అంతేగాక అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని, అలానే పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని,ప్రకాశం రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామని, విశాఖ- చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించామని కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారన్నారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 23)

ఢిల్లీలో వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో బుధవారం జరగనున్న ధర్నా కార్యక్రమానికి ఢిల్లీ విచ్చేసిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన వెంట మాజీ పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 23)

ప్రకాశంను వెనుకబడిన జిల్లాగా ప్రకటింప చేసిన ముఖ్యమంత్రికి తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం ధన్యవాదాలు తెలిపారు. ప్రకాశం జిల్లాను వెనకబడిన జిల్లాగా ప్రకటింపచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి , పార్లమెంట్ సభ్యులకు, అసెంబ్లీ సభ్యులు కూడా కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, ఈ బడ్జెట్‌తో ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.